రెచ్చిపోతున్నారు..!

పేట్రేగిపోతున్న వ్యర్థ రసాయనాల డంపింగ్ ముఠా

- చతుర్ముఖ వ్యూహంతో వ్యవహరిస్తున్న వైనం..
- పీసీబీ, పోలీసు కిందిస్థాయి సిబ్బందితో దోస్తానా..
- కఠినంగా వ్యవహరించాలంటున్న స్థానికులు..



జీడిమెట్లలోని ఓ నాలాలో రసాయనాలు..

జీడిమెట్ల: జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో వ్యర్థ రసాయనాల డంపింగ్ ముఠా బరితెగిస్తోంది. రాత్రివేళల్లో కాలకూట విషాలను తీసుకువచ్చి యథేచ్ఛగా జీడిమెట్ల ప్రాంతంలోని నాలాల్లో డంప్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. డంపింగ్‌కు అడ్డుకట్ట వేయాల్సిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వీరిని పట్టుకోలేకపోతున్నారు. డంపింగ్ ముఠా అన్ని వర్గాల అధికారులను మేనేజ్ చేస్తూ తమ పని తాము కానిస్తున్నారు. దీంతో డంపింగ్ ముఠాచేసే పాపపు పనిని ఆపే వారు లేకుండా పోయారు.

చతుర్ముఖ వ్యూహాన్ని పాటిస్తున్న డంపింగ్ ముఠా..

డంపింగ్ ముఠా గ్యాంగ్ ఎవరి కంటా పడకుండా చతుర్ముఖ వ్యూహాన్ని అనుసరిస్తోందంటే ఏ రేంజ్‌లో డంపింగ్ జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. డంపింగ్ చేసే రోజు 2గంటల ముందు కొందరు ద్విచక్ర వాహనంపై వస్తారు. జనం లేని చోట ఎక్కడ డంప్ చేయాలో స్పాట్ నిర్ణయిస్తారు. తర్వాత ఏ సమయంలో డంప్ చేయాలో ఓ నిర్ణయానికి వస్తారు. వీరు అనుకున్నట్లుగా గడ్డపోతారం, బొంతపల్లి, చౌటుప్పల్ నుండి వ్యర్థ రసాయనాల వాహనాలను ముందుగానే ట్యాంకర్లలో తీసుకువచ్చి ఔటర్‌రింగ్ రోడ్డు సమీపంలో నిలిపి ఉంచుతారు. రాత్రి 12గంటల తర్వాత ట్యాంకర్‌కు ముందు రెండు ద్విచక్ర వాహనాలు ఎస్కార్ట్‌గా వస్తాయి. తర్వాత ఒక కారులో వీరి ముఠానాయకుడు వస్తాడు. డంప్ చేసే పరిసరాల్లో వీరి ముఠానాయకడు కారులో కూర్చుని ఉంటాడు. ట్యాంకర్ తీసుకువచ్చి 20నిమిషాల్లో రసాయనాలను డంప్ చేసి అక్కడ నుండి వెళ్లిపోతారు.

అమ్యామ్యాలతో పీసీబీ, పోలీసుబాసులు గప్‌చుప్ !

ముఖ్యంగా వీరు పీసీబీ, పోలీసు కిందిస్థాయి సిబ్బందిని వారి వశం చేసుకుంటారు. దీంతో పైస్థాయి అధికారులు ఎప్పుడు చెకింగ్‌కు వస్తున్నారో కిందిస్థాయి సిబ్బందికి సమాచారాన్ని డంపింగ్ ముఠాకు అందజేస్తుంది. సమాచారం ముందుగానే వీరిని పట్టుకోవడం అధికారులకు కష్టంగా మారిందని సమాచారం. పీసీబీ, పోలీసు బాసులు వారి సిబ్బంది వద్ద సమాచారాన్ని గోప్యంగా ఉంచితే గాని డంపింగ్ ముఠాను పట్టుకోవడం కష్టం.

సులువుగా తప్పించుకుంటున్న మాఫియా..

ఇప్పటికే పీసీబీ అధికారులు డంపింగ్ ముఠాను పదులసార్లు పట్టుకుని దుండిగల్, జీడిమెట్ల పీఎస్‌లలో పిర్యాదులు చేసి కేసులు చేసారు. కాగా దొరికిన కొన్ని రోజులకే పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసుల అదీనంలో ఉన్న కెమికల్ ట్యాంకర్‌లు యథావిధిగా డంపింగ్ ముఠా వద్దకు చేరిపోతున్నాయి. దొరికిన డంపింగ్ ముఠాను సైతం పోలీసులు వదిలేస్తుండటంతో వారు ఇది మామూలే కదా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

కేసులు నమోదు చేశాం



ఇప్పటికే డంపింగ్ విషయంలో పలువురిపై కేసులు నమోదు చేశాం. ఇటీవల దుండిగల్, జీడిమెట్ల పరిధిలో డంపింగ్ జరుగుతన్నట్లు మాకు సమాచారం ఉంది. ఇప్పటికే నాలాల్లో శాంపిల్లు సేకరించాం. రాత్రిపూట స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డంపింగ్ చేసే వారిని పట్టుకుని కఠినంగా వ్యవహరిస్తాం..

– రాజేందర్, మేడ్చల్ జిల్లా పీసీబీ అధికారి

ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్ష

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోన్‌లోని ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన పలు అంశాలపై గురువారం జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ ఫుడ్, రెస్టారెంట్లు, పండ్లను కృత్రిమంగా పండించే ప్రాంతాలపై, మహిళలు, వృద్ధులు తినే ఆహార పదార్థాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. నాణ్యమైన ముడి పదార్థాల వినియోగం, పరిశుభ్రత పద్ధతులు, ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 ప్రకారం వీధి వ్యాపారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు బి. లక్ష్మీ కాంత్, బి. పవన్‌కుమార్, కూకట్‌పల్లి జోన్ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలి



విశాల్‌ను సత్కరిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: థాయలాండ్‌లో మార్చి 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించిన థాయ్ మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌లో పూర్తి కాంటాక్ట్ ఫైట్‌లో రైలా విశాల్ గోల్డ్ మెడల్‌ను సాధించాడు. ఈ సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు విశాల్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల్ గోల్డ్ మెడల్ సాధించి హైదరాబాద్ నగరానికి మంచి పేరు తెచ్చారని, భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు.

జేఎన్‌టీయూతో ఒప్పందం

బాలానగర్: జేఎన్‌టీయూలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ఇన్నోవేషన్, స్టార్టప్ డైరెక్టర్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నెట్‌వర్క్‌తో గురువారం వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో ఒప్పందం కుదిరింది. వాద్వానీ సంస్థ జేఎన్‌టీయూ విద్యార్థుల ఆలోచనకు తగిన శిక్షణ ఇవ్వటం, విద్యార్థులు ఆలోచనకు పదును పెట్టి వారి చేత స్టార్టప్ కంపెనీలకు కావల్సిన శిక్షణ ఉచితంగా అందిస్తారు. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ



మూసాపేట: మూసాపేటలోని జెడ్‌పీహెచ్‌ఎస్ బాయ్స్ పాఠశాలకు గురువారం హైదరాబాద్ వైశ్య యువ అసోసియేషన్ సభ్యులు 10 ఎస్ టైపు కుర్చీలను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు మేడిశెట్టి నరేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



సతీష్

భాగ్యనగర్‌కాలనీ: తన చావుకు ఎవరూ కారణం కాదు, నాకున్న సమస్యలే అంటూ లెటర్ రాసి ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ సుమన్ తెలిపిన మేరకు.. కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో నివాసం ఉంటున్న వంచనగిరి సతీష్ ఫోరంమాల్‌లోని పాంటలూన్స్ షాపింగ్ మాల్‌లో హెడ్ క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. అతను పనిచేస్తున్న షాపింగ్ మాల్‌లో ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మానివేశాడు. బుధవారం ఉదయం హాస్టల్ నుంచి వెళ్లిపోయాడు. కుమారుడికి ఫోన్‌చేసినా స్పందించకపోవటంతో నగరానికి వచ్చిన తండ్రి హాస్టల్ గదిలో పరిశీలించగా ఓ లేఖ దొరికినట్లుగా గుర్తించాడు. ఆ లేఖలో తన చావుకు ఎవరు కారణం కాదు, నాకున్న సమస్యల వల్లే చనిపోతున్నానని లెటర్ రాసి అదృశ్యమైనట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ తులసినగర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం ఆరవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం హోమం, అనంతరం పూజా కార్యక్రమం, మధ్యాహ్నం భోజన కార్యక్రమం నిర్వహించారు. తులసినగర్ పరిసర ప్రాంత భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరమణ, సెక్రటరి మురళీ మోహన్ పాల్గొన్నారు.

ఒకే ఆటోలో 12 మంది ఇలా..!



కుత్బుల్లాపూర్ : ఆటో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. గతంలో అనేక సంఘటనల్లో డ్రైవర్ పక్కన ఉన్న ప్యాసింజర్లు కూర్చోవడం వల్లే జరిగినట్లు గుర్తించారు. అయితే వాటిని కట్టడి చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించకపోవడం మూలంగా ఆటోవాలలు రెచ్చిపోతున్నారు. డ్రైవర్ సీటుకు ఇరువైపులా నలుగురు, వెనక సీట్లో 8 మందిని కూర్చోబెట్టుకొని 12 మందితో షాపూర్ నగర్ ఉషోదయ టవర్ గాజులరామారం వెళ్లే రోడ్డులో ఆటోవాలా వెళ్తూ 'సాక్షి' కెమెరాకు చిక్కాడు. ఇలా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ ఏదైనా ప్రమాదం జరిగితే తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నిజాంపేట్: వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో అధికారులు చర్యలు చేపడుతున్నారు.. కమిషనర్ రామకృష్ణ రావు ఆదేశాల మేరకు నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీలలో ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగుతున్నామని కమిషనర్ పేర్కొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన

సనత్‌నగర్: గృహ నివాసితులు తమ ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు మాత్రమే చెత్తను అందించాలని ఖైరతాబాద్ సర్కిల్ ఉప కమిషనర్ జగన్ అన్నారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్లలో గురువారం స్వచ్ఛతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప కమిషనర్ జగన్‌తో పాటు ఏఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రవీణ తదితరులు హాజరై స్వచ్ఛతా కార్యక్రమాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. చాలా మంది రోడ్లపై చెత్తను పడేసి చేతులు దులుపుకోవడం సరి కాదని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరి ఆరోగ్యం బాగుంటుందన్నారు. ప్రతి కాలనీ, వీధి, ప్రతి ఇంటి ముందుకు స్వచ్ఛతా ఆటోలు వస్తున్నాయని, ఇళ్లల్లోని చెత్తను ఆటోలకు అందించి స్వచ్ఛతకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా.. పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య విభాగం సూపర్‌వైజర్లు రవి, అరవింద్‌కుమార్, బస్తీ నాయకులు, మహిళా పొదుపు సంఘాల ప్రతినిధులు, రీసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

- అల్లావుద్దీన్ కోఠి,సనత్‌నగర్, అమీర్‌పేట్ డివిజన్లలో ప్లకార్డులను ప్రదర్శిస్తూ స్థానికులకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.

వేసవి జాగ్రత్తలపై అవగాహన

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, రాజీవ్ గృహకల్పలోని బస్తీ దావాఖానలలో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్లు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. వారంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు చేపడుతూ సీజినల్ వ్యాధులపై మరియు వేసవి కాలంతో వేడిని తట్టుకోవడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలపై వివరించారు.

ట్రాఫిక్ సమస్యను పట్టించుకోరా?



రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనలతో నిలిచిపోయిన ట్రాఫిక్..

కుత్బుల్లాపూర్: జాతీయ రహదారి– 44 పై ఒకవైపు ఫ్లై ఓవర్ .. మరోవైపు రోడ్డు పనులు జరుగుతుండగా ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు విఫలమవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు కేవలం చలాన్ల పైన దృష్టి సారించడం మూలంగా సర్వీస్ రోడ్డు పూర్తిగా ట్రాఫిక్ జామ్‌తో నిండిపోతుంది. ముఖ్యంగా ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు భారీ వాహనాలు ప్రవేశం కావడంతో ఈ సమస్య తీవ్రంగా మారుతుంది. ఇదే సమయంలో ట్రాఫిక్ పోలీసులు సైతం అక్కడక్కడ చలాన్లు విధించే పనుల్లో ఉండడం మూలంగా రోడ్డుపైనే వాహనాలు నిలిపి వెళ్తున్నారు. ఈ క్రమంలో సర్వీస్ రోడ్డులో వచ్చే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. భారీ వాహనాలు వచ్చే సమయాల్లో సర్వీస్ రోడ్డులో ఎలాంటి వాహనాలు నిల్పకుండా కట్టడి చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు కనిపించకుండా పోవడంతో వాహనాలు ఇరువైపులా నిలిపి గంటల తరబడి వెళ్లిపోతున్నారు.

పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో...

పెట్ బషీరాబాద్, అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి అంగడిపేట వరకు 20ఫీట్ల రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపుతుంటే ట్రాఫిక్ పోలీసులు మాత్రం కేవలం వాటిని ఫోటోలు దింపి చలాన్లు విధించే పనులే చేస్తున్నారు. కానీ వారిని కట్టడి చేయకపోవడంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి వెళ్లిపోతున్నారు. ఎదురెదురుగా ఏ ఒక్క వాహనం వచ్చినా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్నా ఇక్కడ అక్రమ పార్కింగ్ లను అరికట్టలేక పోతున్నారు.

రోడ్ సైడ్ విక్రయాలతో జేబులు గుల్ల...

ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్న వాహనదారులది ఒక సమస్య ఉంటే పార్కింగ్ చేసి వెళ్లిన వాహనదారుల సమస్య మరోలా ఉంది. రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులను కట్టడి చేయలేకపోతున్న ట్రాఫిక్ పోలీసులు వారు ఇచ్చే రోజువారి మామూళ్లకు అలవాటు పడి వదిలివేయడం మూలంగా రోజుకు ఎక్కడో ఒకచోట సర్వీస్ రోడ్డులో కొత్త హోటళ్లు, తోపుడు బండ్లు, ఇతరత్రా టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేస్తూ పోతున్నారు. ఇక్కడ వాహనం ఆపి చాయ్ తాగిన వారి ఇంటికి వచ్చే చలానాతో షాక్ తినాల్సి వస్తుంది. ఐదు రూపాయలు పెట్టి చాయ్ తాగే లోపు.. ట్రాఫిక్ పోలీసులు విధించే వెయ్యి రూపాయల విషయంపై లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు రోడ్ సైడ్ ఏర్పాటు చేసే తిను బండరాలను కట్టడి చేసి వాటిని తొలగించే కార్యక్రమం చేపడితే సర్వీస్ రోడ్డులో ఉన్న ట్రాఫిక్ సమస్య కట్టడి చేసినట్లు అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇష్టానుసారంగా పనులు...

కోట్లాది రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు కొనసాగుతున్న ఫ్లై ఓవర్, రోడ్డు పనులు కొన్నిచోట్ల ఇష్టానుసారంగా తవ్వి వదిలివేయడం మూలంగా నెలల తరబడి పనులు కొనసా...గుతూనే ఉన్నాయి.. దీంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తుంది. ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో జరిగే పనులు నెలల తరబడి జరుగుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో జరిగే పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఏ రోడ్డు బ్లాక్ చేస్తారో.. ఏ రోడ్డు తెరుస్తారో.. అన్న విషయాన్ని వాహనదారులు కనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారు. ట్రాఫిక్ పోలీసులతో మమేకమై.. హెచ్చరిక బోర్డులు పెట్టిన తర్వాతనే రోడ్డు డైవర్షన్ ఉండాలి కానీ ఇక్కడ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్, జాతీయ రహదారి అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించడం మూలంగా వాహనదారులు నిత్యం ఇక్కడ ఇబ్బందులు పడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.



సర్వీస్ రోడ్డులో నిత్యం ఇదే పరిస్థితి..

ఎస్‌టీపీ ప్లాంట్లతో మురుగునీటి శుద్ధి





ఎస్‌టీపీ ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ రెయిన్‌బో విస్తా వద్ద నిర్మిస్తున్న ఎస్‌టీపీ ప్లాంట్ పనులను గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని, స్థలం విషయంలో కానీ, ఇతర ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌టీపీ ప్లాంట్ల వల్ల నియోజకవర్గంలోని మురుగునీరు శుద్ధి చేసి మంచినీరు వదిలే విధంగా ఉపయోగపడుతుందని, దీని వల్ల ప్రజల ఆరోగ్యానికి మేలు కలుగడమే కాకుండా పర్యావరణానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షఫీద్దీన్ ఆధ్వర్యంలో హైదర్అలీ, ఎంఐ ఇలియాజ్, సయ్యద్ సలావుద్దీన్, ఎండి ఖలీం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. గురవారం వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అదే విధంగా మూసాపేట డివిజన్‌లోని తూము శ్రీహరి పటేల్ ఆధ్వర్యంలో కొండల్‌రావు, లక్ష్మీపతి, చిన్నారావు, పంచముఖ్, విజయ్, పాల్గొన్నారు.

ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్



ఆక్రమణలు తొలగిస్తున్న జీహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి మండలం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ట్రాఫిక్ పోలీసులు ప్రభుత్వ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి మండలంలో గురువారం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. గత రెండు నెలలుగా కూకట్‌పల్లి మండంలోని అన్ని సర్కిళ్లలో ప్రత్యేక ఆక్రమణ నిరోధక డ్రైవ్‌లు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని రోడ్డు నెంబర్ 2,3, రంగభుజంగ థియేటర్ నుంచి ఐడిపిఎల్ జంక్షన్ వరకు, గాజుల రామారం క్రాస్ రోడ్డు నుంచి మహదేవపురం ఎల్లమ్మబండ క్రాస్ రోడ్డు వరకు నేతాజీనగర్ పార్కు వద్ద ఆక్రమణల తొలగింపుకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి ఆక్రమణలను తొలగించారు. అదే విధంగా చింతల్, శ్రీనివాసనగర్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు.

IDBI BANK

ఐ.డి.బి.ఐ. బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం.46-22-11, కర్రి సూరిరెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్, రాజమండ్రి - పిన్-533103

ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

[illegible] 2002 [illegible] 11-12-2015 [illegible] 01-03-2018 [illegible] "ఎక్కడ ఏమి ఉన్నదో అదే", "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు [illegible]

ఐడిబిఐ బ్యాంక్ వారికి 30-11-2015 నాటికి [illegible] రూ.6,88,08,082/- [illegible] 19-04-2024 న వేలం [illegible]

[illegible]

స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
[illegible]	రూ. 21,60,000/-	రూ. 2,16,000/-

కనీస బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

వేలం యొక్క తేదీ & సమయం : 19.04.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేదీ మరియు సమయం : 18.04.2024 సా॥ 4.00 గం॥ల లోపు

ఆస్తి తనిఖీ యొక్క తేదీ & సమయం : ప్రతి రోజు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

1. [illegible] "ఎక్కడ ఏమి ఉన్నదో అదే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అది మాత్రమే" [illegible]
2. [illegible] M/s C1 India Pvt. Ltd [illegible]
3. [illegible] ఖాతా సంఖ్య : 0943191 5010026, [illegible] IFSC Code : IBKL0000094 [illegible]
4. [illegible] M/s C1 India Pvt. Ltd [illegible] మొబైల్ నెం.9948182222, ఈ-మెయిల్ : andhra@c1india.com మరియు వెబ్‌సైట్ : www.bankeauctions.com [illegible] IDBI బ్యాంక్ వెబ్‌సైట్ : www.idbibank.in మరియు www.bankeauctions.com [illegible] www.bankeauctions.com [illegible] IDBI బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, [illegible]
5. [illegible] "www.bankeauctions.com" or www.idbibank.in [illegible] IDBI బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్, [illegible]
6. [illegible] మొబైల్ నెం.91761 00848 / [illegible] మొబైల్ నెం.94907 44433 [illegible]
7. [illegible] మొబైల్ నెం.94907 44433, ఇమెయిల్ ఐడి: vs.geetha@idbi.co.in [illegible]
(ఎ) [illegible] 2018 [illegible]
(బి) CBI, ACB, [illegible] 26-04-2018 & 06-07-2021 [illegible] CBI [illegible] SRO [illegible]
(సి) [illegible] 08-06-2015 [illegible]
(డి) 2018 [illegible]

తేది : 28.03.2024, ప్రదేశం : రాజమండ్రి | సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్